
# రాత్రి

## రామా చంద్రమౌళి



జేబులోనుంచి పిడికిలిని బైటకు తీసి—

పిడికిలి తెరిచి.... అంతా చిల్లర.... ఐదు పైసలు.... పది పైసలు.... పావలాలు—లెక్క పెడుతున్నాడు

చకచకా.... మనస్సు పరుగెత్తుతూ.... పరుగెత్తుతూ....

పళ్ళ చక్రాల నడుమ చిరు పిచ్చుకలా.... బరువైన పాదం క్రింద పండు టమాటాలా— చితుకుతోంది హృదయం చితికి ప్రాణం చిమ్మి.... చిట్లి.... శూన్యం.... కళ్ళనిండా ... దేహం నిండా.... సృష్టినిండా శూన్యం.... ఒట్టి శూన్యం

చిల్లర నాణేలు

చిల్లర బ్రతుకులు

చిల్లర జీవితం—ప్స్.... ఎన్నాళ్ళీ చిల్లర తనం

బి ఎ ఎమ్మే ఇవన్నీ కలిసి 'క్లాసు'ను కూడా కలుపుకుని ఈ చిల్లరతనాన్ని దూరం చేయలేకపోయాయి తననుండి

ఇంకా చిల్లరగా జీవించలేడు తను.

ఇంకా కన్నీళ్ళతో ఇంకా ఆకలితో అవమానంతో అడుక్కోవడంలో ప్స్ ఉహూ.... వద్దు ...వద్దు ఈ జీవిత మొద్దు.

గోల్డ్ మెడల్‌ను అమ్ముకుంటున్న రోజున ఎంత బాధో....సముద్రాన్ని పిడికెడు గుండెలో బంధించి భరిస్తూ మూగగా టాంక్ బండ్ పైహుస్సేన్ సాగర్ గాఢ నిశ్శబ్దాంతరంగంలోకి చూస్తూ ఆ రాత్రంతా అలా శిలలా ఉండిపోయి మౌనంగా రోదించినరోజు నరకం.. చెప్పరాని,చెప్పలేనివేదన-

లెక్క పెడుతున్నాయి కళ్ళు చిల్లరను

మొత్తం కలిపి మూడు రూపాయల ఐదు పైసలు.

అబ్బా-ఇంకా ఇంకా ఇరవై పైసలుకావాలి.

ఇరవై పైసలుంటే చాలు — ఐపోతుంది. అంతా ఓ కే ఐపోతుంది.

ఈరాత్రి గడిచి రేపు.... రూపులేని రేపు....
రేప్—ధూఁ—

ఇంకా ఇరవై పైసలు ఎలా-ఎలా-ఎలా సంపాఁంచాలి ఇరవై పైసలు. దేన్నమ్మి సంపాదించాలి ఏముంది ఇంకా తనదగ్గరమ్మ డానికి. నమ్మడానికి ఇప్పటికేం అన్నీ అమ్మే శాడు పుస్తకాలు. వస్తువులు మనము మర్యాద ఉవరికి యూనివర్శిటీలో వేలమంది కరతాళ హర్షధ్వానుల మధ్య ఎంతో గర్వంతో అందు కున్న గోల్డ్ మెడల్ —

గోల్డ్ మెడల్‌ను అమ్ముకుంటున్న రోజున ఎంత బాధో... సముద్రాన్ని పిడికెడు గుండెలో బంధించి భరిస్తూ మూగగా టాంక్ బండ్‌పై హుస్సేన్ సాగర్ గాఢ విశ్శబ్దాంతరంగంలోకి చూస్తూ ఆ రాత్రంతా అలా శిలలా ఉంది పోయి మౌనంగా రోదించిన రోజు—

నరకం ... చెప్పరాని. చెప్పలేని వేదన-

వాళ్ళకది ఒట్టి బంగారు బిళ్ళ. తనకో వెలలేని ఓ అపూర్వ శ్రమఫలితం ఓ విజ యం.

ప్చ్-పోనీ. బాధలతో జీవితమే మొద్దు బారిపోయింది.

ఇప్పుడెలా ఇంకా ఇరవై పైసలు. ఎలా సంపాదించాలి.

రోడ్డుపై నిలబడి ఆకాశం దిక్కు చూస్తు న్నాడు.

ఎర్రని పశ్చిమాకాశంలో నుండి సూర్యుడు మాయమౌతున్నాడు.

... ఇకరాత్రి రాజ్యమేలబోతోంది హుఁ.

ఈరాత్రితోనే ముగిసిపోవాలి కథంతా.

తొందర తొందరగా తేలాలి సంగతి.


చటుక్కున ఆలోచన. మెరుపు... తలలో మెరుపు-

ఇంకా జేబులో పెన్నుంది- దాన్ని అమ్మేస్తే అమ్మేస్తే ఇరవై పైసలు రావా.

వస్తాయి కాని ప్రాణం లాంటి ఆపెన్ను.... బి ఎ పరీక్షలు రాసి—ఎమ్మే రాసి—గోల్డ్ మెడల్ సంపాదించి గన్నులా పనిచేసిన పెన్ను

ఇరవై పైసల కోసం

కళ్ళనిండా నీళ్ళు ఓయీ కన్నీళ్ళారా....



ఎందుకొస్తారు నిప్పురవ్వల్లా. ఎందుకు కాలు స్తారు యీ పగిలిన గుండెలను . పొండి .. ఇక పొండి

పెన్నును బైటకు తీశాడు

"బాబూ పెన్ను కొంటారా. పావలాచాలు"

ఎవరో పెన్నును చూచి. ముఖాన్ని చూచి "ఎక్కడ దొంగిలించావ్‌రా" అని గుడ్లురిమి-

"ఎమ్మే రాశాను బాబూ ఈ పెన్నుతో ఒక్క పావలా చాలు"

ఇంకెవరో ముఖం చూచి చిట్లూర్చి–

మరెవరో ఎగదిగా చూచి–

ఎవరో ఓ పుణ్యాత్ముడు పెన్ను తీసుకొని జేబులో పెట్టుకుని అర్ధరూపాయి బిళ్ల ఇచ్చాడు

"ఐపోయింది మూడు రూపాయల పావలా తయారైపోయింది పద–పద

రాత్రయి పోయింది

నడుస్తున్నాడు వేగంగా.... ఇంకా వేగంగా–

చీకటి పడి కాస్త ముదిరిగానే వాడు డబ్బా తెరుస్తాడు డబ్బాలో గోలీలు మత్తుమందు గోలీలు. నిద్రగోలీలు. శాశ్వత నిద్రగోలీలు. "మూడ్రూపాయల పావలాకు ఫుల్ బాటిల్–"

"ఇరవై గోలీలు"

ఎంతమత్తో మళ్ళీ ఎన్నడూ తేరుకోనంత మత్తు .. తీయని మత్తు.

"ఒక ఫుల్ బాటిలియ్యి దాదా"

వెళ్ళాలి .టాంక్ బండ్‌పైకి. వెళ్ళి సిమెంట్ బెంచీపై కూర్చుని ఆ నిశ్శబ్దంలో హుస్సేన్ సాగర్‌లోకి చూస్తూ కూర్చుండి.... కూర్చుండి, గంటలు.... గంటలకొద్దీ ఆనిశ్శబ్ద మాధుర్యాన్ని అనుభవించి చివరికి సీసానిండా గోలీలను మింగి బి.ఎ. ఎమ్మే సరిఫికేట్లను చించేసి–

* * * *

"టంగ్—"

ఒకటే గంట

టాంక్‌బండ్‌పై జనం రద్దీ తగ్గుతోంది. ఒక్క సెకండ్ షో సినిమాల ట్రాఫిక్ మాత్రమే ఉంది యీ రద్దీకూడ ఐపోయిందంటే యిక తను తనుగా ఒంటరిగా....

కాని.... ఆమె.... ఆ సిమెంటు బెంచీపై ఒంటరిగా కూర్చుని అప్పుడప్పుడు తనవంక చూస్తున్న ఆమె ఎవరో ఆమె యింత రాత్రి ఎందుకు ఒంటరిగా యిలా కూర్చుంది భయమేయడంలేదా ఆమెకు.

ప్చ్—ఏమో.

అడుగుతే ... ఆమెతో మాట్లాడితే–

హుఁ.... పోనీలే ... తనే నిష్క్రమించబోతూంటే వేరే మనిషి గురించి తనకు ఆలోచన ఏమిటి.

"టంగ్–టంగ్–"

రెండు గంటలు

ఆమె యింకా అలాగే దీక్షగా చూస్తోంది నీళ్ళలోకి

తను ఆమె దిక్కు చూస్తూ

ఆమె అప్పుడప్పుడు తన దిక్కు చూస్తూ... .

ఆమె లేచి—

వస్తోంది .. తన వైపే.... తన దిక్కే

"ఏమిటిలా ఒంటరిగా కూర్చున్నారు" నవ్వింది.... అందంగా.... తీయగా.

"........"

"నేను మీ ప్రక్కన కూర్చోవచ్చా"

"........" ప్రక్కకు జరిగాడు

"మీ పేరు"

"........"

ఆమే మాట్లాడుతోంది.

అతనామెను పరిశీలిస్తున్నాడు.

వేశ్యలా లేదు అలా అని సంపూర్ణంగా సంసార పక్షం ఫ్రీగా లేదు. చదువుకున్న మనిషిలా ఉంది. మంచి సంస్కారం కనబడుతోంది మాటల్లో.

కాలం గడుస్తున్నకొద్దీ చేరువైపోతోందామె ...తన చొరవతో హృదయానికి దగ్గరగా వస్తోంది

కిద్దంగా

"నాకు తెలుసు మీరు బాగా చదువుకున్నారు" అంది.

"ఔను–ఎమ్మే గోల్డ్ మెడల్"

ఉద్యోగం కోసం బాగా ప్రయత్నించారు... కాని దొరకలేదు"




కలిసివున్నది ?

బెన్‌హర్ అప్పట్లో వచ్చిన భారీ ఆంగ్ల చిత్రం.

ఓ పార్టీలో ఆ చిత్ర నిర్మాతని విడాకులు తీసుకున్న ఓ జంట కలిసింది

"మీరు చాలాకాలం కలిసి జీవిస్తారనుకున్నా" అన్నాడు బెన్‌హర్ నిర్మాత వాళ్ళతో

"మేం ఎక్కువగా కలిసి వున్నది మీ మీ బెన్‌హర్ సినిమా చూస్తున్నప్పుడే.." అన్నాడు జంటలో వ్యక్తి

–శివన్ ((హైద్రాబాద్)

"అలసిపోయారు బాగా.... విసిగిపోయారు"

"........"

"చచ్చిపోవాలనుకుంటున్నారా సీసెడు నిద్రమాత్రలు మింగి"

చటుక్కున తలెత్తాడు.... కాని ఆమె ముఖం చూడలేక ...పట్టుబడ్డ దోషిలా"

"నా భర్త ఓ క్లాస్‌మాన్ ఎ క్లాస్ ఫీపియల్స్‌కు నన్ను తార్చి ఎందరికో ప్రమోషన్లు. అపాయింట్‌మెంట్స్ యిప్పిస్తూంటాడు. నేను ఆ రకంగా యీ రాత్రి ఒకనికి ప్రమోషన్ యిప్పించి–అలసి వచ్చి యిక్కడి కూర్చున్నాను శాంతికోసం...."

"అప్పుడు మీరు మామూలు మనిషి రిక్షా తొక్కవచ్చు కూలీపని చేయవచ్చు.... ఆత్మగౌరవంగల ఏ నౌకరైనా చేయవచ్చు ఒక్క వైట్ కాలర్ జాబే చేయాలని ఎందుకనుకోవాలి మీరు"

"ఐనా ఉద్యోగమే కావాలనుకుంటే.... రేపు రాత్రి నేను మళ్ళీ యిక్కడికొస్తాను మీనిర్ణయం చెప్పండి కాని నేను నమ్ము కోల్పోయినే.... సరే ఒకసారి వానలో తడిశాక ఎన్నిసార్లు తడిసినా ఒకటేననుకో నీకు ఉద్యోగమిప్పిస్తాను.... కాని ఆత్మ ఏమంటుంది. దాంట్లో తృప్తి ఉంటుందా–డిసైడ్ యువర్ సెల్ఫ్"

ఆమె అతని జేబులోని సీసాను తీసి హుస్సేన్‌సాగర్‌లోకి విసిరేసింది.

'టుడుంగ్'మని చప్పుడు .. ప్రక్కనే ఆమె నవ్వు.... విశ్వాసం నిండిన నవ్వు


"రేపు వస్తాను మీ నిర్ణయం వింటానికి"

శ్తోందామె ... తూర్పు దిక్కు.... రోడ్డుపై నుండి నగరంలోకి.

ఆమె పైనుండి ఎర్రగా సూర్యోదయమౌతోంది—

*


We thought of PYRAMID the best world craftmanship before we create our



Pyramids
WET GRINDERS
to you.
attractive commercial & domestic models
The Pyramid Industries
COIMBATORE-641009 · Phone: 26609
darshan